మే 18, 2006

## బ్యాంకు ఛార్జీలలో హేతుబద్ధత లక్ష్యంగా ఒక పథకాన్ని రూపొందించడం కోసం ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్

బ్యాంకు ఛార్జీలలో హేతుబద్ధతను సాధించడానికి ఒక పథకాన్ని రూపొందించి, వాటిని బ్యాంకులు తమ ఖాతాదారుల పట్ల అనుసరించవలసిన పారదర్శక ప్రవర్తనా నియమావళిలో చేర్చటం కోసం రిజర్వు బ్యాంకు నేడు తమ సంస్థలో ఒక నిపుణల సంఘాన్ని నియమించింది. ఇటువంటి ప్రవర్తనా నియమావళికి బ్యాంకులు కట్టుబడి ఉండేలా భారతీయ బ్యాంకింగ్ కోడ్స్ మరియు ప్రమాణాల బోర్డు పర్యవేక్షిస్తుంది.

ఈ వర్కింగ్ గ్రూపులో ఈ క్రింది ప్రముఖులు సభ్యులుగా నియమితులయ్యారు.

సర్వశ్రీ

(1) ఎన్. సదాశివన్, బ్యాకింగ్ ఓంబడ్స్‌మెన్, ముంబై- ః చైర్మన్

(2) ఎస్ దివాకర, అఖిల భారత డిపాజిటర్ల అసోసియేషన్

(3) హెచ్.ఎన్.సినోర్, ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతీయ బ్యాంకుల అసోసియేషన్

(4) పి.శరన్, చీఫ్ జనరల్ మేనేజర్, డి.బి.ఒ.డి

(5) కాజా సుధాకర్, సిజిఎమ్, ఆర్‌పిసిడి : సభ్యుడు/కార్యదర్శి

ఈ క్రింది విషయాలను బ్యాంకు నిపుణుల బృందం పరిశీలనార్థం నివేదించింది.

1) ఈ పథకం కింద చేర్చడానికి అర్హమైన వివిధ ఆర్థిక బ్యాంకింగ్ సంబంధమైన ప్రాథమిక సేవలను గుర్తించి క్రోడీకరించే బాధ్యత.

2) బ్యాంకు ఛార్జీల పరిమాణాన్ని నిర్ణయించడంలో బ్యాంకులు అనుసరిస్తున్న పద్ధతులు-ప్రాతిపదికలపై అధ్యయనం చేయడం.

3) వాటి హేతుబద్ధతకు ఆధారమైన సూత్రాలను పరిశీలించడం, అటువంటి ఛార్జీలను నిర్ణయించడంలోనూ, మార్పులు చేయడం వంటి విషయాలపై హేతుబద్ధతను రూపొందించడం కోసం ఒక పథకాన్ని రచించడం.

4) పైన (3లో) వివరించినట్లుగా ఈ పథకానికి సంబంధించిన ఏవైనా అదనపు విషయాలను ఖాతాదారుల పట్ల అనుసరించాల్సిన పారదర్శక ప్రవర్తనా నియమావళిలో చేర్చాలని భావిస్తే వాటికి తగిన సూచనలు చేయడం.

5) భారతీయ బ్యాంకింగ్ కోడ్స్, మరియు స్టాండర్డ్స్ బోర్డు పారదర్శక ప్రవర్తనా నియమావళికి సంబంధించిన విషయాలను అమలు చేయడంపై తగిన చర్యలను సూచించడం.

6) తదితర సంబంధిత విషయాలపై సూచనలు చేయడం

ఈ బృందం జులై 2006 వ సంవత్సరం చివరి నాటికి తమ నివేదికను సమర్పిస్తుందని బ్యాంకు ఆశిస్తోంది.

బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలలో హేతుబద్ధత, పారదర్శకత లోపించడంపై ప్రజానీకం నుండి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చిన విషయాన్ని బ్యాంకు తన వార్షిక విధాన ప్రకటన, పేరా 162లో ప్రముఖంగా ప్రస్తావించింది. ఇటువంటి ఫిర్యాదులు బ్యాంకింగ్ రంగంలో గల లోపాలు, బలహీనతలను సూచిస్తున్నాయని బ్యాంకు భావిస్తోంది. ఈ కారణంగానే బ్యాంకు వార్షిక విధాన పత్రంలో బ్యాంకు ఛార్జీలలో హేతుబద్ధత సాధించడం కోసం ఒక పథకాన్ని రూపొందించడం కోసం నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

**అల్పనా కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2005 - 2006/1490